

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 09 జూలై 2024 పేజీలు : 04


# "కొత్తపాత కలయిక" తో నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

## - కొత్త ప్రభుత్వంలోనైనా ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేనా.. - నేటి సమావేశంపై అందరి దృష్టి




**అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త**

కొత్తపాత సభ్యుల కలయిక మధ్య జడ్పీ సర్వ సభ్య సమావేశం మంగళవారం జరగనుంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో నూతన కూటమి ఏర్పడటం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు టిడిపి సభ్యులే గెలుపొందడంతో ఎక్స్ అఫిషియో సభ్యులుగా నూతనంగా ఎంపికైన ఎమ్మెల్యే, ఎంపిలు సర్వసభ్య సమావేశానికి హాజరు కానున్నారు. జిల్లా పరిషత్‌లో ఒక టిడిపి, ఒక ఇండిపెండెంట్ సభ్యులు ఉండగా జడ్పీటిసిలు ఉండగా, 61 మంది వైకాపా సభ్యులుగా గతంలో ఎన్నికయ్యారు. ఇందులో ఒకరు టిడిపిలో చేరగా, మరొకరు ఇటీవల మృతి చెందడంతో ప్రస్తుతం అధికారికంగా 59 మంది జడ్పీటిసిలు వైకాపా తరుపున కొనసాగుతున్నారు. అయితే జడ్పీ సర్వ సభ్య సమావేశానికి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు తొలి సమావేశానికి హాజరు అవుతారా లేదా అన్నది అధికారికంగా నిర్ధారణ కాలేదు. అయితే జిల్లాలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం పూర్తి స్థాయిలో పంటలు వేయలేని పరిస్థితి లోఉండటంతో కొత్తప్రభుత్వంలో జరుగుతున్న తొలి జడ్పీ సర్వసభ్య సమావేశంలో రైతాంగ సమస్యలను ప్రస్థావించి వారికి న్యాయం చేసే దిశగా చర్యలు చేపడుతారన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తం అవుతోంది. అదే విధంగా జడ్పీ ఉన్నతాధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తీరును జడ్పీటిసిలు ఎండగట్టే అవకాశం కనిపిస్తోంది. దీనికి తోడు జిల్లాలోని అనేక అపరిస్కృత సమస్యలను సభ దృష్టికి జడ్పీటిసిలు తీసుకురానున్నారు. జిల్లాలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 59 మంది జడ్పీటిసిలు ఉన్నప్పటికీ ఏ స్థాయిలో ప్రజా గళాన్ని సభలో లేవనెత్తుతారో అన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది. గత పాలకుల నిర్లక్ష్యాన్ని నూతనంగా ఎంపికైన ఎమ్మెల్యే, ఎంపిలు లేవనెత్తే అవకాశం ఉండగా ప్రస్తుత సమస్యలపై ఎంపిపి, జడ్పీటిసిలు ఎందరు ఎంపిపిలు గళం విప్పుతారు అన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న కీలకమైన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ప్రాధాన్యతగా మారుతోంది.

# ఆదర్శ ప్రాయుడు అమిలినేని సురేంద్రబాబు

## - నిరుద్యోగ డిఎస్సీ అభ్యర్థులకు ఆశాకిరణం - టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ముమ్మరంగా సాగుతున్న శిక్షణ - రోజు 1430 మంది అభ్యర్థులకు శిక్షణ - శిక్షణకు కేరాఫ్‌గా మారిన కళ్యాణదుర్గం



సభలో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో**

ప్రముఖ నిరా ్మణ సంస్థ ఎస్ఆర్ ఇన్ఫ్రా డవలపర్ అధినేత అమిలినేని సురేంద్రబాబు గతంలో తక్కువ కాలంలోనే రోడ్లు, బ్రిడ్జిలు వివిధ ప్రాజెక్టుల పనులను చేపట్టి తక్కువ కాలంలోనే పూర్తి చేసి అందరి మన్ననలను పొందారు. అనంతపురం నగరం తదితర ప్రాంతాల్లో అందరినీ ఆకట్టుకునే విధంగా రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. తక్కువ కాలంలోనే నిర్మాణాలు పూర్తి చేసి, అమిలినేని సురేంద్రబాబు, ఆ నిర్మాణ సంస్థ ప్రజలతో శబాష్ అనిపించుకుంది. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం టికెట్టుతో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో అమిలినేని సురేంద్రబాబు గెలిచి సంచలనం సృష్టించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలుగుదేశం ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడంతో కరువు, వెనుకబాటు తనానికి నిరుద్యోగ, టెట్, డిఎస్సీ అభ్యర్థులకు నిష్ణాతులైన వివిధ ప్రాంతాలకు చెందిన ఫ్యాకల్టీని పిలిపించి శిక్షణ కార్యక్రమాలు సొంత ఖర్చుతో ఇప్పించాలని ఎమ్మెలే ్య సురేంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం, మడకశిర నియోజకవర్గాకలు చెందిన అభ్యర్థులకు ఈ నెల 3వ తేది నుంచి కళ్యాణదుర్గంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో టెట్, డిఎస్సీ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండటం విశేషం. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. దాదాపు 1430 మందిని శిక్షణ కోసం టెట్, డిఎస్సీ అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకుని శిక్షణకు హాజరవుతున్నారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సొంత ఖర్చులతో మధ్యాహ్నం సమయంలో భోజన సదుపాయాన్ని కూడా ఉచితంగా కల్పిస్తున్నారు. విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అవనిగడ్డ తదితర ప్రాంతాలకు చెందిన నిష్ణాతులైన వివిధ సబ్జెక్టుల్లో ఫ్యాకల్టీ వారిని ఇక్కడకు రప్పించి టెట్,



శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

డిఎస్సీ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 6:45 వరకు శిక్షణ కార్యక్రమం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం 8 నుంచి 9:00 గంటల వరకు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ విధంగా పరీక్షల ఫలితాలను కూడా రెండు మూడు రోజుల్లో నోటీసు బోర్డులో వేయడం, ఆ అభ్యర్థులకు కూడా పంపడం జరుగుతోంది. మధ్యాహ్నం సమయంలో భోజన విరామం తప్ప ప్రతిరోజు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సాధారణంగా వివిధ పట్టణాల్లో డిఎస్సీ, టెట్ అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమాలు 90 రోజులపాటు నిర్వహిస్తే, 25వేలు ఫీజు తీసుకుంటున్నారని, భోజనం, రూం సదుపాయం కోసం నెలకు 7-8వేలు తీసుకుంటున్నారని కోచింగ్ నిర్వహకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 90 రోజులపాటు టెట్, డిఎస్సీ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే, ఒక్కొ అభ్యర్థికి 50వేల దాకా ఖర్చు చేయాల్సి ఉంటుందని కళ్యాణదుర్గంలో ఉచిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఎంతో మేలు చేసినట్లు అవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ శిక్షణ కార్యక్రమాలకు చంటిబిడ్డలను ఎత్తుకుని కూడా కొందరు మహిళా అభ్యర్థులు వస్తున్నారు. సేవా దృక్పతంతో సొంత ఖర్చులతో కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిర్వహిస్తున్న టెట్, డిఎస్సీ అభ్యర్థుల శిక్షణ కార్యక్రమం పట్ల పలువురు అభ్యర్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ఇతర నేతలు, స్వచ్ఛంద సంస్థలు తగిన రీతిలో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



శిక్షణ వచ్చిన అభ్యర్థులకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# ఇసుక మాఫియా రాజ్యం పోయింది

## - పేదలు ఇల్లు కట్టాలంటే ఇక ఇసుక భయం ఉండదు - ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని అందుబాటులోకి తెచ్చింది - చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చారు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో**



ఐదేళ్లపాటు సాగిన ఇ సుక మాఫజయా రాజ్యంపోయిందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం నుంచి ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన నేపథ్యంలో ఆమె అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నెల రోజుల్లోనే ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో పేదల సొంతింటి కల నెరవేరే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు నిర్మాణ రంగం ఊపందుకుంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందన్నారు. గత ఐదేళ్లలో పేదలు కట్టుకోవాలంటే 60 శాతం ఇసుకకే వెచ్చించాల్సి వచ్చేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్‌రెడ్డి బ్యాచ్ దోచేసిందన్నారు. ఇకపై రాష్ట్రంలో ఇసుక దోపిడి ఉండదని పరిటాల సునీత అన్నారు.

# సకాలంలో అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జులై 8 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 490 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో మాట్లాడి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వికలాంగుల సంక్షేమం కొరకు జిఒ నెంబర్ 27ను అనుసరించాలని, ప్రతి ప్రభుత్వశాఖలో అమలు చేయాలని రోస్టర్ తప్పక పాటించాలని వికలాంగులకు సంబంధించిన రిజర్వేషన్ అమలు ఏవిధంగా చేయాలో చూడాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ-ఆఫీస్ ద్వారా ఫైల్స్ నడవాలని తద్వారా పనులన్నీ వేగవంతంగా సులభతరంగా అవుతుందని ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి ఒక్కరూ ఈ-ఆఫీస్ అనుసరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్,, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, సిపిఒ అశోక్‌కుమార్, ఎస్‌డిసి శిరీష, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజరావు, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఇఒ వరలక్ష్మి, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి ఫిరోజ్‌ఖాన్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఏపిఎస్‌ఆర్టీసి ఆర్ఎం సుమంత్, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిటిసి వీర్రాజు, సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఎల్‌డిఎం నర్సింగ్‌రావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిఒ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, సర్వే ఏడి రూప్లనాయక్, చేనేత జౌళిశాఖ ఏడి అప్పాజీ, మార్కెటింగ్ ఏడి చౌదరి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ఆర్జేడీ అక్రమాలు వెలుగులోకి..!

## - స్కూల్ నిర్వహణకు పనికిరాని భవనానికి అనుమతులు మంజూరు - హైస్కూల్ సెక్షన్‌కు అనుమతులు ఇవ్వొద్దని ఆర్జేడీకి ప్రతిపాదనలు పంపిన డీఈవో - అయినా కూడా హైస్కూల్ సెక్షన్‌కు అనుమతి ఇచ్చిన ఆర్జేడీ వైనం - ప్రైమరీకి కూడా అనుమతి ఇవ్వాలని డీఈవోపై తీవ్ర ఒత్తిడి - మరొక భవనంలోకి షిఫ్ట్ చేసుకోవాలని నోటీసు జారీ చేసిన డీఈవో



శ్రీ మహేశ్వరి ప్రైవేట్ స్కూల్‌కు డీఈవో జారీ చేసిన నోటీసు

**అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త**

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖదే. కానీ ప్రాంతీయ విద్యాశాఖ అధికారి మాత్రం అనుమతులు లేకుండా నిర్మించిన ఐదు అంతస్తులలోని ప్రైవేట్ స్కూల్‌కు అడ్డగోలుగా అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. సాక్షాత్తు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి ఇవ్వొద్దని ప్రతిపాదనలు పంపించినప్పటికీ ఆయన అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలో శ్రీ మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు మూడు అంతస్తుల వరకే పంచాయతీ అనుమతి ఇచ్చింది. కానీ ఆ యాజమాన్యం ఎలాంటి అనుమతి తీసుకోకుండా వేసవి సెలవుల్లో అదనంగా మరో రెండు అంతస్తులను నిర్మించడం జరిగింది. అలా రెండు అంతస్తులు అదనంగా నిర్మించడం వలన కింద ఉన్న అంతస్తుల్లో చీలికలు వచ్చాయి. దీనిపై ఇటీవల పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఇందుకు డీఈవో స్పందించి డీఈవో ఐదు మంది (డీఈవో, డీవైఈవో, ఇంజనీర్, స్థానిక ఇద్దరు ఎంఈవోలు) తో కూడిన కమిటీని నియమించి స్వయంగా ఆ భవనాన్ని క్షుణంగా పరిశీలించి విచారణ చేశారు. ఆ భవనంకు మూడు అంతస్తుల వరకే పంచాయతీ అనుమతి ఉందని, అదనంగా రెండు అంతస్తులు నిర్మించారని, భవనం వెనుక విద్యార్థులు వెళ్ళి రావడానికి మధ్య పెద్ద గొయ్యి ఉందని, పొరపాటున విద్యార్థులు ఆ గొయ్యిలో పడితే భారీ నష్టం జరిగే అవకాశం ఉంది, ఆ భవనం నిర్మాణం కూడా సరిగ్గా జరగలేదని, అది ఎప్పుడైనా కూలే అవకాశం ఉందని విచారణలో వెలుగులోకి వచ్చాయి. ఇదే విషయాన్ని డీఈవో కమీషనర్, జిల్లా కలెక్టర్, ఆర్జేడీ దృష్టికి తీసుకెళ్ళింది. అప్పుడు ఆర్జేడీ తన ఆఫీసులో పనిచేసే ఓ ఏడి, ఇతర సిబ్బందితో విచారణ చేయించారు. ఆ భవనం పాఠశాల నిర్వహణకు పనికిరాదని గుర్తించి విచారణ నివేదికను అందజేశారు. అప్పుడు ఆయన ఆ విచారణ నివేదికలో పలు చేర్పులు, మార్పులు చేసి హైస్కూల్ సెక్షన్ (6నుంచి పదో తరగతి వరకు) కు అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ భవనం స్కూల్ నిర్వహణకు పనికిరాదని, హైస్కూల్ సెక్షన్‌కు కూడా అనుమతులు ఇవ్వొద్దని డీఈవో పంపించిన ప్రతిపాదనలను, ఆర్జేడీ ఆఫీసు సిబ్బంది విచారించి ఇచ్చిన నివేదికలను పక్కన పెట్టి మరీ ఆర్జేడీ అనుమతులు ఇవ్వడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఆ ప్రైవేట్ స్కూల్‌కు డీఈవో మాత్రం ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైమరీ సెక్షన్ (1 నుంచి ఐదు తరగతులు)కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. స్కూల్‌ను మరొక భవనంకు షిఫ్ట్ చేస్తే అనుమతి ఇస్తానని, లేదా ఐదు అంతస్తులకు అనుమతులు తెచ్చుకుంటే అనుమతి ఇస్తానని లేదంటే ఇవ్వము అని డీఈవో 11-5-2024న యాజమాన్యంకు నోటీసు జారీ చేయడం జరిగింది. అయితే ఆ యాజమాన్యం ప్రైమరీ సెక్షన్‌కు అనుమతులు ఇప్పించుకోవడానికి డీఈవోపై తీవ్ర ఒత్తిడి చేయిస్తున్నట్లు సమాచారం. డీఈవో ప్రతిపాదనల ఆధారంగా హైస్కూల్ సెక్షన్‌కు అనుమతులు ఇవ్వాల్సిన ఆర్జేడీ డీఈవో ప్రతిపాదనలను పక్కన పెట్టి అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడంపై పలు విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. నిబంధనలను విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన ఆర్జేడీపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

### మహేశ్వరి ప్రైవేట్ స్కూల్‌కు అనుమతులు ఇవ్వలేదు : డీఈవో బి.వరలక్ష్మి



ఉవరకొండలోని మహేశ్వరీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైమరీ (1 నుంచి ఐదు తరగతులు)లకు మేము అనుమతులు ఇవ్వలేదు. ఆ బిల్డింగ్‌లో మూడు అంతస్తులు వరకే పంచాయతీ అనుమతి వుంది. కానీ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా అదనంగా రెండు అంతస్తులు నిర్మించారు. అలా అదనరంగా నిర్మించడం వలన కింద ఉన్న అంతస్తుల్లో చీలికలు వచ్చాయి. భవనం నిర్మాణం కూడా సరిగ్గా జరగలేదని ఇంజనీర్‌తో కలిసి విచారణ చేశాము. మేము ఇప్పటి వరకు ప్రైమరీకి అనుమతి ఇవ్వలేదు. ఆ స్కూల్‌ను మరొక చోటకు షిఫ్ట్ చేసుకో వాలి, లేదా ఐదు అంతస్తులకు అనుమతులు తెచ్చుకుంటేనే అనుమతులు ఇస్తామని నోటీసు ఇచ్చాము. ఆ స్కూల్‌కు హైస్కూల్ సెక్షన్ కూడా అనుమతులు ఇవ్వకూడదని ఆర్జేడీకి రాతపూర్వకంగా చెప్పినా కూడా వినకుండా అనుమతులు ఇచ్చారు. నేను మాత్రం ప్రైమరీకి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు.

# టిబి డ్యాం నీటితో కలకల



నీటితో కలకల లాడుతున్న తుంగభద్ర జలాశయం

## - తుంగ నుంచి భారీగా ఇన్‌ఫ్లో - హెచ్‌ఎల్‌సి ఆయకట్టు రైతుల్లో ఆనంద హేళ - ఈ నెల 20న నీటి విడుదలకు సన్నాహాలు

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం నీటితో కలకల లాడుతోంది. తుంగభద్ర జలాశయానికి ఎగువ భాగంలో ఉన్న మలినాడు ప్రాంతం నుంచి భారీగా వర్షపు నీరు వస్తోంది. అహుంబే, తీర్థన హళ్లి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు వస్తుండటంతో తుంగ, భద్ర నదులు ప్రవహించి తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో పెరుగుతోంది. గత 10 రోజుల్లో భారీగా వరద నీరు రావడంతో తుంగభద్ర జలాశయం నీటితో కలకల లాడుతోంది. తద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హెచ్‌ఎల్‌సి ఆయకట్టు రైతులు, కర్నూలు జిల్లాలోని ఎల్‌ఎల్‌సి ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ఈ నెల 20వ తేదిన తుంగభద్ర జలాశయం నుంచి నీటి విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మొదటి ప్రాధాన్యతలో భాగంగా తుంగభద్ర జలాశయం నీటిని మంచి నీటి అవసరాల కోసం వినియోగించుకోవాలని అధికారులు యోచిస్తున్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో పిఎబిఆర్ రిజార్వయర్‌కు హెచ్‌ఎల్‌సి కెనాల్ ద్వారా తుంగభద్ర జలాశయం నుంచి నీటిని విడుదల చేస్తే తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పూర్తి నీటి మట్టం 105 టీఎంసీలు కాగా, ఇప్పటి వరకు 20.851 టీఎంసీల నీరు రిజర్వాయర్ జలాశయంలో ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. సోమవారం రోజు సగటు ఇన్‌ఫ్లో 30,388 క్యూ సెక్కులుగా ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 3.081 టీఎంసీల నీరు మాత్రమే జలాశయంలో ఉంది. అంటే గత ఏడాది కంటే ఈ ఏడాది ముందుగానే తుంగ భద్ర జలాశయానికి వరద నీనరు పోటెత్తిందని చెప్పవచ్చు. గత పదేళ్లలో సగటున ఈ సమయానికి తుంగభద్ర జలాశయంలో 24.497 టీఎంసీల నీరు ఉన్నట్లు గణాంక లెక్కలు చెబుతున్నాయి. గత 10 రోజులుగా తుంగభద్ర జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో తుంగభద్ర జలాశయం నీటితో కలకలలాడుతోంది. తద్వారా అనంతపురం, బళ్లారి, కర్నూలు జిల్లా రైతులు ఆనందానినకి గురవుతున్నారు. ప్రధానంగా ఈ నెల 6వ తేదిన 25,556 క్యూసెక్కులు, 7వ తేదిన 50,715 క్యూసెక్కులు, 8వ తేదిన 30,388 క్యూ సెక్కుల నీరు జలాశయంలోకి చేరింది. ఈ వారం పదిరోజుల్లో తుంగభద్ర జలాశయం నీటి మట్టం మరింత పెరుగుతుందని అధికారులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో పిఎబిఆర్, ఎంపిఆర్‌లలో నీరు లేక ఒట్టి కుండల్లా తయారయ్యాయి. తుంగభద్ర జలాశయం నుంచి నీరు విడుదల చేస్తే మొదటగా పిఏబిఆర్ రిజర్వాయర్‌ను నీటితో నింపే అవకాశం కనిపిస్తోంది.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 8 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ సాగులో లేని రైతులకు సాగునీరు అందించి ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతి పేదవానికి గుండెకు భద్రత కలిగిస్తూ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించిన వైద్యులు డాక్టర్ వైఎస్ రాజశేకర్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపిలు అంజన్‌రెడ్డి, లీలావతి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, మాజీ ఎంపిపి అనూక్, సర్పంచులు అశ్వత్థనారాయణ, మంజునాథ్, కో ఆప్షన్ బషీర్, వైకాపా నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నిషార్‌అహ్మద్, ఇర్ఫాన్, నాయనపల్లి తిప్పన్న, శ్రీరామ్‌రెడ్డి, మాధవరెడ్డి, మైదుగోళం రామాంజి, ఆనంద్‌రెడ్డి, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్రుళ్ల ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంచిసముద్రం సంజీవప్ప, ఆనంద్‌బాబు, జెబీవుల్లా, బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సిమెంట్ వితరణ



విరాళం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 8 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి మండల వైసిపి కన్వీనర్ నారాయణస్వామి 50 బస్తాల సిమెంట్ కోసం ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ తాను ఆలయాల పునర్‌నిర్మాణాలకు తనవంతు ఆర్థిక సాయం గతంలో పలుమార్లు అందచేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే లేపాక్షి సమీపంలో నిర్మిస్తున్న ఆలయానికి అవసరమైన సిమెంట్‌ను తాను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి



వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**అమరాపురం, జూలై 8 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం అమరాపురం గ్రామ సర్పంచు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపిపి ఈరన్న, జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తి, సర్పంచులు గోవిందరాయప్ప, పదానంద్‌గౌడ్, నరసింహప్ప, ఎంపిటిసిలు నాగభూషణ్, ధనుంజయ, హనుమంతరాయ, నారాయణగౌడ్, జయరాం, మాజీ కార్పోరేషన్ డైరెక్టర్ వీర్కేతరాయప్ప, హల్కూరు సురేష్, ప్రసాద్, తిప్పేస్వామి, జెకె నరసింహమూర్తి, కృష్ణారెడ్డి, వీరలింగప్ప, నటరాజు, ఇషాక్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీచిత్రలింగేశ్వరస్వామికి విశేషపూజలు



విశేషపూజలు నిర్వహించిన దృశ్యం

**అమరాపురం, జూలై 8 ప్రభాతవార్త**

మండలంలోని మద్దనకుంట గ్రామంలో వెలసిన పురాతనకాలం నాటి శ్రీచిత్రలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం విశేషపూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచిత్రలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు విశేషపూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని మొక్కుబడిగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, టిడిపి నాయకులు యంజారప్ప, కెంకెర తమ్మరాయప్ప, మాజీ ఎంపిటిసి రవి, వీరలింగప్ప, నాగరాజు, హనుమంతరాయప్ప, రాధాకృష్ణ, మాజీ సర్పంచు శకునప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**హిందూపురం, జూలై 8 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న దీపికావేణు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు హిందూపురంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రైవేటు బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక, వేణురెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, మార్కెట్‌యార్డు ఆర్‌కె ఖలీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. జోహార్ వైఎస్ఆర్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ కన్వీనర్లు మన్సూర్, రాము, మున్సిపల్ కౌన్సిలర్లు శివకుమార్, వెంకటనాగేంద్రబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహనీయుడు వైఎస్ఆర్



వృద్ధులతో కలసి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి కేక్‌ను కట్‌చేస్తున్న వై.ఎస్.ఆర్.టిఎ నాయకులు,

**పుట్టపర్తి, జులై 08, ప్రభాతవార్త**

ఎప్పటికీ మరచిపోలేని బృహత్తర పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్‌టిఎ ప్రధాన కార్యదర్శి రమణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పుట్టపర్తిలోని వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులతో కలసి వైఎస్ఆర్ జయంతి వేడుకలను వైఎస్ఆర్‌టిఎ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల చేతుల మీదుగా వైఎస్ఆర్ జయంతి కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతై, వైఎస్ఆర్ ఉద్యోగులకు చేసిన మేలును, ప్రజలకు అందించిన పథకాలు మరచి పోలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుడిబండలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి



వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

**గుడిబండ, జులై 8 ప్రభాతవార్త**

గుడిబండ మండల వ్యాప్తగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు డిఎల్ ఎంజారేగౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు అభిమానులు, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సంక్షేమానికి పెద్ద పీట వేసి రాష్ట్రప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన వ్యక్తి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, సర్పంచు కరుణాకర్‌గౌడ్, రంగస్వామి, తిప్పేస్వామి, జగదాంబ కిష్టప్ప, ఎంపిటిసిలు నాగేంద్ర, పాతలింగ, ఈడిగ మంజునాథ్, కొంకల్లుకుమార్, దాసరపల్లి శివన్న, యువరాజ్, చిగతుర్పి మంజునాథ్, సిసిగిరి నాగప్ప తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం



డయేరియా వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సౌందర్య

**గుడిబండ, జులై 8 ప్రభాతవార్త**

గుడిబండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గుడిబండ మెడికల్ ఆఫీసర్ సౌందర్య ఆధ్వర్యంలో డయేరియా వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో డయేరియా వ్యాధిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని స్వచ్ఛత, పరిశుభ్రత, మంచి నీరు తదితర వాటిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి డయేరియా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని, అలాగే ప్రజలను కూడా భాగస్వాములను చేసి అతిసార వ్యాధి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయితీ కార్యదర్శిలు, ఆశా కార్యకర్తలు కృషి చేయాలని, అదే విధంగా గ్రామాలలో మురికి కాలువలను పరిశుభ్రంగా ఉంచి మంచి నీటి సౌకర్యం కల్పించే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బంగారమ్మ, ఈఓఆర్డి నాగరాజునాయక్, డాక్టర్ శ్రీనివాస్‌నానయక్ వెంగళరావు, పంచాయితీ కార్యదర్శిలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు జూదరులు అరెస్టు

**తాడిమర్రి, జులై 8 ప్రభాతవార్త**

తాడిమర్రి మండలం పూల ఓబయ్యపల్లి గ్రామ సమీపంలో పేకాట జూదం ఆడుతున్న 9 మందిని పోలీసులు అరెస్టు చేయగా ఇద్దరు తప్పించుకుని వెళ్లారు. ఈ దాడుల్లో ఎస్ఐ నాగస్వామి, పోలీసులు వారిని అరెస్టు చేసి వారి నుంచి 10,650 రూపాయలు నగదును, ఐదు మోటారు సైకిళ్లను స్వాధీనంచేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు.

# బొలెరో వాహనం బోల్తా

- 16 మందికి గాయాలు
- నలుగురి పరిస్థితి విషమం



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ఐ













ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు

**బత్తలపల్లి, జులై 8 ప్రభాతవార్త**

మాల్యవంతం నుండి తాడిమర్రి వెళ్లే రహదారిపై సోమవారం సాయంత్రం బొలెరో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బొలెరో లోని 16మందికి గాయాలు కాగా నలుగురి పరిస్థితి విషమంగా వుంది. పెను ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులతో పాటు బాధిత కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నారు.

వివరాలలోకి వెళితే తాడిమర్రి మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన కూలీలు ఉదయాన్నే 16మంది కూలీలు బొలెరో వాహనంలో చీని కాయలు కోయడానికి నార్పల మండలానికి వెళ్లారు. పని ముగించుకుని అదే వాహనంలో స్వగ్రామానికి వస్తుండగా మాల్యవంతం నుండి తాడిమర్రికి వెళ్లే ప్రధాన రహదారిలో పెట్రోల్ బంకులో నుండి కారు వస్తుండగా దానిని తప్పించే ప్రయత్నంలో బొలెరో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 16మంది డ్రైవర్ గోవర్ధన, ధరణి, లక్ష్మీనరసమ్మ, ధనలక్ష్మి, లక్ష్మి, కుళ్లాయప్ప, శ్రావణి, జయరాం, నారాయణమ్మ, ధస్తగిరమ్మ, పెద్దక్క, నారాయణమ్మ, పార్వతి, శ్వేత, వీరనారమ్మ, లక్ష్మిదేవిలకు గాయాలు కావడంతో బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమచికిత్స అనంతరం ధరణి, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, వీరనారమ్మల పరిస్థితి విషమంగా వుండడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ శ్రీనివాసులు ఆర్డీటి ఆసుపత్రికి వెళ్లి ప్రమాధ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి

- ఆర్డీటి వైద్యులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన

**బత్తలపల్లి, జులై 8 ప్రభాతవార్త**



గాయపడిన వారిని పరామర్శిస్తున్న కూటమి నాయకులు

మండలంలోని మాల్యవంతం గ్రామ సమీపాన సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటంభ, సంక్షేమశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. సోమవారం సాయంత్రం మాల్యవంతం గ్రామసమీపాన బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో 16మంది కూలీలు గాయపడిన విషయం తెలిసిందే. వారందరిని బత్తలపల్లి ఆర్డీటికి తరలించడంతో ప్రమాద విషయాన్ని కూటమి నేతలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి సూచనల మేరకు మంత్రి సత్యకుమార్ కార్యాలయ సిబ్బంది హరీష్, డోలా రాజారెడ్డి, టిడిపి నాయకులు సతీష్‌కుమార్, బిజెపి మండల కన్వీనర్ వీరనారప్ప, జనసేన నాయకులు ఆర్డీటి ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. అనంతరం మంత్రి గాయపడిన వారికి మెరుగైన చికిత్సలు చేయాలని మంత్రి సూచించినట్లు వైద్యులకు తెలిపారు.

## ఇసుక పంపిణీలో అక్రమాలకు తావివ్వవద్దు



ఇసుక స్టాక్‌పాయింట్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి

**బత్తలపల్లి, జులై 8 ప్రభాతవార్త**

మండలంలోని ఇసుక స్టాక్‌పాయింట్‌ల నుండి లబ్దిదారులకు ఇసుక పంపిణీలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పంపిణీ వుండాలని ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి ఆదేశించారు. సోమవారం నల్లబోయనపల్లి సమీపంలో వున్న ఇసుక స్టాక్ పాయింట్‌ను తహశీల్దార్ శివశంకర్ నాయక్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇసుక స్టాక్‌పాయింట్ నిర్వాహకులతో మాట్లాడుతూ ఇసుకను లబ్ధిదారులకు మాత్రమే చేరేలా చూడాలన్నారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఇసుక పంపిణీ సజావుగా సాగాలన్నారు. ఇసుక టన్నుకు ప్రభుత్వ నిభందనల మేరకు రూ. 277లు మాత్రమే తీసుకోవాలన్నారు. ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే స్టాక్ పాయింట్‌ను తెరచి వుండాలన్నారు. డిజిటల్ విధానంలో మాత్రమే డబ్బులు చెల్లించాలన్నారు. వారి వెంట కార్యదర్శి నారాయణస్వామి, పోలీసులు వున్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

న- ద్విచక్రవాహనదారుడు మృతి



ప్రమాదంలో మృతిచెందిన లక్ష్మినారాయణ



ప్రమాదానికి కారణమైన కారు

**బత్తలపల్లి, జులై 8 ప్రభాతవార్త**

మండలంలోని ఈదుల ముష్టూరు క్రాస్ వద్ద జాతీయరహదారిపై సోమవారం తెల్లవారుజామున ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో ద్విచక్రవాహన దారుడు అక్కడికక్కడే మృతిచెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముష్టూరు గ్రామానికి చెందిన సాకే లక్ష్మినారాయణ (65) ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ క్రమంలో సోమవారం తెల్లవారుఝామున గ్రామం నుండి బత్తలపల్లికి ద్విచక్రవాహనంలో వస్తున్నాడు. ద్విచక్రవాహనం ముష్టూరు క్రాస్ వద్ద రోడ్ క్రాస్‌చేస్తుండగా అనంతపురం నుండి మదనపల్లికి వెళుతున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వస్తున్న లక్ష్మినారాయణ గాలిలో ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారమందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## రైలు ఢీకొని వృద్దుడు మృతి

**బత్తలపల్లి, జులై 8 ప్రభాతవార్త**



రైలు ఢీకొని మృతి చెందిన లక్ష్మన్న

మండలంలోని తంభాపురం గ్రామంలో భార్యను ఫించన్ డబ్బులు ఇవ్వలేదంటూ రోకలితో కొట్టి చంపిన నిందితుడు సోమవారం రైలు ఢీకొని మృతిచెందాడు. ధర్మవరం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తంభాపురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మను భర్త లక్ష్మన్న (68) ఈ నెల 6న మధ్యం మత్తులో ఫించన్ డబ్బులు ఇవ్వలేదన్న అక్కసుతో రోకలి బండతో మోది హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ రోజు నుండి పరారీలో వున్న లక్ష్మన్న కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా దొరక్కుండా తిరుగుతున్నాడు. ఈ నేపధ్యంలో సోమవారం ధర్మవరం రైల్వే పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి ధర్మవరం, చిన్నేకుంటపల్లి స్టేషన్ల మధ్య రాత్రి తిరుపతి ప్యాసింజర్ రైలు ఢీకొనడంతో మృతిచెందినట్లు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇతడు నీలం కలర్ ఫుల్ నిక్కరు, నీలం సిమెంటు కలర్ బనియన్ ధరించినాడని, ఇతనికి కాళ్లు, చేతులపై తెల్లటి పొడ వున్నట్లు ఆచూకి తెలిస్తే వివరాలు తెలపాలని తెలపడంతో గ్రామస్థులు గుర్తించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



వైఎస్ఆర్ జయంతి వేడకలను నిర్వహిస్తున్న దృశ్యం



కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

**చెన్నేకొత్తపల్లి, జులై 08 ప్రభతవార్త**

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు, వైఎస్ఆర్‌సిపి, మండల నాయకులు అభిమానులు, సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా చెన్నేకొత్తపల్లిలోని వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహానేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ర్హాష్టానికి చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం స్థానికంగా ఉంటున్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జిగ అంజలి, జడ్పిటిసి మైలవరం గోవిందరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గుంతకల్లు, జులై 8 ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఎంపిడిఒ శ్రీనివాసచౌదరికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్‌వ్యాధులైన డయేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులు ప్రబలే అవకాశం వుందన్నారు. అధికారులు మంచినీటి ట్యాంకులు, ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి బ్లీచింగ్‌పౌడర్ పిచికారి చేయాలని కోరారు. డ్రైనేజి, సిసి రోడ్లు, తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో మండల కార్యదర్శి రామురాయల్, నాయకులు దేవేంద్ర, ఉమర్‌బాష, గురుస్వామి, సూర్యనారాయణ, తదితరులు వున్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



వాసగిరి మణికంఠకు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**గుంతకల్లు, జులై 8 ప్రభాతవార్త**

ఐటిఐ విద్యార్హతతో ఏపిఎస్‌ఆర్టీసిలో అప్రెంటీస్ పూర్తి చేసిన కార్మికులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయబాధ్యులు వాసగిరి మణికంఠకు ఏపిటిఎటియు గుంతకల్లు ప్రతినిధులు సోమవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అప్రెంటీస్ శిక్షణ పూర్తి చేసి ఉద్యోగ ఉపాధి లేక తమ జీవితాలు దుర్భరంగా మారాయని పేర్కొన్నారు. గడిచిన ప్రభుత్వాలు గ్యారేజీలో ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. గత 14 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఉద్యోగాలు లేవని వయోపరిమితి పెరిగిపోయిందని తమను ఆదుకోవాలని కోరారు. తమ సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మణికంఠ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణ్‌సుకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి షబాల రామకృష్ణ, జిల్లా ఉపప్రధాన కార్యదర్శి జె.రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యా సంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న డిఈఓ, డిప్యూటీ డిఈఓపై విచారణ చేసి సస్పెండ్ చయాలి

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ఉన్నటువంటి భాష్యం స్కూల్లో వేల రూపాయలతో అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న భాష్యం విద్యా సంస్థల యాజమాన్యంపై పలు సార్లు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చిన స్పందించని విద్యాశాఖ అధికారులు.. కావున తమరైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షురాలు ప్రతిభ భ్యూరతి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్రలు, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా నాయకులు నవీన్, వీరు మాట్లాడుతూ.. స్కూల్ పరిధిలో పుస్తకాలు అమ్ముతుంటే డివైఈఓ వచ్చి పుస్తకాలీ గదిని సీజ్ చేస్తారు అని తెలిసి, స్కూల్‌కి కొంత దూరంలో రూమ్ తీసి భాష్యం పేరుతో పుస్తకాలు ముద్రించి, బ్యాగులు అమ్ముతున్నారన్నారు. అలాగే ఒక గోడౌన్‌లో పుస్తకాలు అక్రమంగా అమ్ముతూ వాటిని పట్టుకోవడానికి వెళ్లిన విద్యార్థి సంఘాల మహిళలపైన భాష్యం యాజమాన్యం అసభ్య పదజాలంతో ప్రవర్తించడం జరిగిందన్నారు. ఇదే విషయంపైన డిప్యూటీ ఈఓకి కంప్లైంట్ చేయడం జరిగింది. ఆయన స్కూల్ దగ్గరికి వచ్చి పరిశీలించగా ఆయన సమక్షంలోనే స్కూల్‌లో పీజీ స్ట్రక్చర్ లేదని తెలిసి అదే విధంగా స్కూల్ తెరిచి ఇన్ని రోజులు అవుతున్నా కనీసం ఒక్కరోజు కూడా విద్యార్థులని తీసుకెళ్లి ఆ గ్రౌండ్ లో ఆటలు గాని ఆడించడం లేద ని చెప్పి అక్కడ ఉన్నటువంటి చుట్టుపక్కల వాళ్లు కూడా, విద్యార్థులు తల్లిదండ్రులుగా ఆరోజు కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ, డిప్యూటీ డీఈఓ గార్లపైన తక్షణం చర్యలు తీసుకొని భాష్యం విద్యా సంస్థలు వెంటనే సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, రాజేంద్ర, చైతన్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


భాష్యం విద్యా సంస్థలపై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## పిల్లలకు చదువుతోపాటు సేవా భావం నేర్పాలి - జనరల్ సర్జన్ డాక్టర్ రమణనాయక్

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

పిల్లలకు చదువుతోపాటు సేవాభావాన్ని చిన్నప్పటి నుంచి అలవాటు చేయాలని, లావణ్య ఆసుపత్రి జనరల్ సర్జన్ డా.రమణనాయక్, డా.లావణ్యలు పేర్కొన్నారు. సోమవారం వారి కుమారుడు మాస్టర్ రిత్విక్ నాయక్ 10వ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అమ్మఒడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించి అనంతరం వారికి భోజనం వడ్డించారు. అన ంతరం డాక్టర్ రమణనాయక్ దంపతులు ప్రతి సంవత్సరం తమ పిల్లలల పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం, పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ, మహిళ లకు చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటామని, పిల్లలకు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా కార్యక్ర మాలు చేస్తూ ఉండాలన్నారు.


కేక్ కట్ చేస్తున్న రిత్విక్ నాయక్


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న డాక్టర్ రమణనాయక్ దంపతులు

## చెరగని జ్ఞాపకం పెద్దాయన వైఎస్ఆర్
### - ఘనంగా వైఎస్ఆర్ జయంతోత్సవ వేడుకలు

పామిడి, జూలై 08 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలు చేస్తూ నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన పెద్దాయన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి చెరగని జ్ఞాపకంగా మారారని వైసీపీ కన్వీనర్ జోజోడే కుమార్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ 75వ జయంతోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఆపార్టీ శ్రేణులు ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పిస్తూ కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జోజోడే కుమార్ మాట్లాడుతూ కరువు జిల్లా అనంతపురంను సస్యశ్యామలం చేసేందుకు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అహర్నిశలు శ్రమించారని తెలిపారు. ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, స ంక్షేమ పథకాలను అమలు చేసిన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతుడని కొనియాడారు. వైఎస్ఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలైన పథకాలు ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపిందని ప్రస్తుత నేపద్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి పాటుపడుతూ తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించుకున్నారని తెలియజేజ్జూ వైఎస్ఆర్, జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. అనంతరం ప్రభుత్వా సుపత్రి లోని రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈకా ర్యక్రమ ంలో వైసీపీ నాయకులు సునీ ల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, ఎం. హెచ్. అనీల్ కుమార్‌రెడ్డి, బొల్లు వెంక ట్రా మిరెడ్డి, మున గల రంగనాయకులు, రాజు, సూర్యనారాయణరెడ్డి, బొట్టు రామచంద్ర, అనుంపల్లి సూరి, ఎద్దులపల్లి వీరాం జనేయులు, రామేశ్వర్‌రెడ్డి, ఉమేష్, సుంకన్న, శివారెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న వైసీపీ శ్రేణులు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్ష సరికాదు
### - ఎస్సీ, ఎస్టీ, జేఏసి నేత సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్షత, వేదింపులు, అణచివే తలు అధఃకంగా మారాయని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొ న్నారు. సోమవారం స్పందనలో జిల్లా ఎస్పీ గౌతమి శాలిని కలిసి పోలీస్‌శాఖలో దళిత, గిరిజన ఉద్యోగులను వేదింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. సాకే హరి వినతిపత్రం అందజేశారు. ప్రజ లకు రక్షణ భద్రత కల్పిస్తున్న పోలీస్ శాఖలో సైతం దళిత, గిరిజన ఉద్యోగుల పట్ల ఉన్నతా ధికారులు పలు రకాలుగా వేదింపులకు గురి చేయడం బాధ్యాకరమన్నారు. ఆ కోవలోనే తాడిపత్రి సిఐ ఆనంద్‌రావు ఆత్మహత్య, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సై శ్రీరాములు, శ్రీనివాస్ ఆత్మహత్యలు చేసుకున్నట్లు అర్థమవు తోందన్నారు. విచారణ జరిపి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు సుంకన్న, రామకృష్ణ కుమార్, వన్నూరప్ప, ఓబులేసు, తిరుపతయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాకే హరి, తదితరులు

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు


కేక్ కట్ చేస్తున్న వైసీపీ శ్రేణులు


తరిమెలలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

.ప్రజల మనస్సు గెలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు. శింగనమల మండల కేంద్రంలో ఎంపిపి యోగేశ్వరి, గురురెడ్డి, శ్రీనివాస్‌నాయక్, నాగవర్ధన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రామకృష్ణరెడ్డి, ఎన్‌వి.నారాయణ, ఆదినారాయణరెడ్డి, కుళ్లాయప్ప, గోపాల్, ఆదిశేషు, తిరుపతయ్య, రమణారెడ్డి, శివపురం రమణ, గురుగుంట్ల సర్పంచు వెంకటరాముడు, భాస్కర్‌రెడ్డి, నాగలగుడ్డం వెంకట రమణ, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, తరిమెలలో గోవర్ధన్‌రెడ్డి, బాలిరెడ్డి, రమేష్ తదితరులు వైఎస్ఆర్ వవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## .ప్రజా బాంధవుడు వైఎస్ఆర్
### - మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో

.ప్రజల మనస్సు గెలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రజాబాంధవుడని శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ.. వైఎస్ ఆర్ నిరంతరంగా పేదల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే వారని, ఇందులో భాగంగా అనేక పథకాలు అమలు చేశారన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు.


వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఎంపిలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

అనంతపురం రూరల్, జూలై08 ప్రభాతవార్త:

అనంత జిల్లా ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, పార్థసారధిలకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో పాస్టర్లుమార్క్, జీవన్, రూపస్ కుమార్, జహంగీర్ జాషువా, శాంత వర్ధన్‌లు ఎంపిలను సోమవారం వారి కార్యాలయల్లో మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువతో సత్కరించి శుభా కాంక్షలు తెలియజేసి వారిని చర్చిల మరమ్మతులకు, బరియల్ గ్రౌండ్స్‌లకు స్థలాలు కేటాయించి వాటికి కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయించి ఆదే విధంగా క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని ఎంపిలను పాస్టర్స్ కోరడంతో ఎంపిలు సానుకూలంగా స్పందించి తప్పకుండా మీరు అడిగిన వాటిని నేరవేర్చడానికి కృషి చేస్తామని హామి ఇచ్చారని రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలియజేశారు.


ఎంపిలకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న పాస్టర్స్.

## వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డిని పులివెందులలోని ఆయన నివాసంలో మాజీ రాష్ట్ర ప్రభు త్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజినేయులు, రాఘవరెడ్డి తదితరులు కలిశారు.


వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబశివారెడ్డి

## ప్రభుత్వ సిబ్బందిని ఎస్ఎస్‌బిఎన్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాల (స్వ) ప్రిన్సిపాల్‌గా నియమించాలి

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

శ్రీసాయిబాబా జాతీయ కళాశాల (ఎస్ఎస్‌బిఎన్) విద్యార్థులను, మా కళాశాల ఒక ఎయిడెడ్ కళాశాల. కానీ, మా కళాశాలలో గత 5 నెలల నుంచి సి.ప్రభాకర్‌రాజు (రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఎస్ఎస్‌బిఎన్) తన పదవి కాలం జనవరి 2024తో ముగిసినప్పటికి ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్నారు. విద్యార్థులము అయిన మేము, విద్యా సంస్థల నాయకులు ఈ విషయంపై ప్రశ్నించగా ప్రైవేటు సిబ్బందిగా క ఒనసాగుతున్నానని, ప్రభుత్వ ప్రిన్సి పల్‌ను నియమించే వరకు నేనే ప్రైవేటు ప్రిన్సిపల్‌గా కొనసాగుతానని సమాధానం ఇచ్చారన్నారు. ఒక ఎయిడెడ్ కళాశాలలో ప్రైవేట్ సిబ్బంది ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నది ప్రభుత్వ నిబంధనలకు విరుద్దమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాల విద్యార్థులు అలీ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ప్రజలకు అందించిన సేవలు మరవలేనివి రాచానపల్లి వైకాపా నాయకులు.

అనంతపురం రూరల్, జూలై08ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలు మరవలేనివని రూరల్ మండల రాచానపల్లి సిండికేట్‌నగర్ వైకాపా నాయకులు పేర్కొన్నారు. రూరల్ మండలంలోని రాచానపల్లి సిండికేట్‌నగర్‌లో సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతిని గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపట్టానికి పూజ మాలలు వేచి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన మహా వ్యక్తి వైఎస్ఆర్‌నేన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రజాభీష్టానికి అనుగుణంగా సుపరిపాలన అందించిన వ్యక్తి వైఎస్ఆర్‌నేన్నారు. వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రా సిఎం అయిన తొలి రోజు నుంచే ప్రజాకర్షక పథకాలను తీసుకొచ్చి ప్రజల అందరి మన్నలు పొందారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రజాపాలన సాగించి ప్రజా ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. వైఎస్ఆర్‌కు అనంత జిల్లా అంటే ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు.

## పేదల గుండెల్లో నిలిచిన మహానీయుడు వైయస్సార్
### పేదలకోసం పుట్టిన నాయకుడు వైయస్సార్ - ప్రజలు టీడీపీకి అవకాశం ఇచ్చారు మేలు చేయండి .. ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం జూలై 8 ప్రభాతవార్త

పేదల గుండెల్లో నిలిచిన మహానీయుడు,మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని శింగనమల నియోజకవర్గం నేత ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మకట్ట సమీపంన ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి ఆయనతోపాటు వీరాంజనేయులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన మంచి పనులే ఆయనను మహనేతను చేశాయన్నారు.ఒక నేత చనిపోతే రాష్ట్రమంతా కన్నీరు. పెట్టిందంటే అది ఒక్క వైయస్సార్‌కు మాత్రమే,ఆయన చేసిన మంచి పనులే అందరిచేత కన్నీరుపెట్టించిందన్నారు.ఆయన బౌతికంగా దూరమైనా ప్రజల మనసుల్లో చిరంజీవిగా ఉన్నారు.ఆయన జీవితం మార్గదర్శకం అన్నారు.వ్యవసాయ రంగంలో విప్లవం తెచ్చి రైతుకు ఊపిరి పోసిన నాయకుడని కొని యాడారు.వైయస్సార్ చేసిన అనేక సంక్షేమ పథకాలు అనేక రాష్ట్రాలకు దిక్సూచిగా మారాయన్నారు.2024లో ప్రజలు టీడీపీకి మంచి తీర్పు ఇచ్చారని అది గుర్తుపెట్టుకొని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్నారు.హామీలను పక్కనపెట్టి వైఎస్ ఆర్సిపి శ్రేణులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించా రు.దాడులు ఇలానే పాల్పడితే తప్పకుండా తిరుగుబాటు మొదలవు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో వారితోపాటు వైసీపి నాయకులు జడ్పిటీసీ నీలం భాస్కర్, బుక్కరా యసముద్రం సర్పంచు పార్వతి,పూల నారాయణ స్వామి,మండల కన్వీనరు నరేష్, సాకే లక్ష్మినారా యణ, ముత్యలు రంగా, వజ్రం గంగరాజు, మండల ఎస్సీసెల్ కన్వీనరు వరికూటి కాటమయ్య, పూల రంగా,డీలరు సత్తి,చంద్రమోహన్, అనేరి ఆది, దయ్యాలకుంటపల్లి ఎంపిటిసీ శివారెడ్డి,సర్పంచు సద్దారమేష్, డీలరు భాస్కర్,బెల్దారి పెద్దన్న తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.


వైయస్ విగ్రహానికి నివాళలు అర్పించి కేక్‌ను కట్‌చేస్తున్న సాంబశివారెడ్డి

## వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తాం
### - కందుకూరు వైకాపా నాయకులు

అనంతపురం రూరల్, జూలై 08 ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల ను కొనసాగిస్తామని రూరల్ మండల కందుకూరు గ్రామ వైకాపా నాయకులు పేర్కొన్నారు. రూరల్ మండలంలోని కందుకూరులో సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతిని గ్రామంలోని యూత్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూజ మాలలు వేచి అనంత రం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన మహా వ్యక్తి వైఎస్ఆర్‌నేన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రజాభీష్టానికి అనుగుణంగా సుపరిపాలన అందించిన వ్యక్తి వైఎస్ఆర్ నేన్నారు. వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రా సిఎం అయిన తొలి రోజు నుంచే ప్రజాకర్షక పథకాలను తీసుకొచ్చి ప్రజల అందరి మన్నలు పొందారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రజాపాలన సాగించి ప్రజా ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. వైఎస్ఆర్‌కు అనంత జిల్లా అంటే ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ఈ కార్యక్ర మంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు.

## అక్కంపల్లిలోని డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి
### సర్పంచ్,కార్యదర్శిని కోరిన టిడిపి నాయకులు,ప్రజలు.

అనంతపురం రూరల్, జూలై 08 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అక్కంపల్లి గ్రామంలో గల డ్రైనేజీ సమస్యను పరిష్కారికి కృషి చేసి మెయిన్ డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని గ్రామ టిడిపి మస్తాన్, మాజీ ఎంపిటిసి ఇమ్మాల్, హజరత్, కార్యకర్తలు,ప్రజలు గ్రామ సర్పంచ్ మల్లెల పుష్పవతి లింగమయ్య,కార్యదర్శి మహమ్మద్ రఫిని కోరారు. సోమవారం సర్పంచ్,కార్యదర్శి టిడిపి నాయకులు మస్తాన్,మాజీ ఎంపిటిసి ఇమ్మాల్,హజరత్,కార్యకర్తలు,ప్రజలతో కలసి మురికినీరు ఉన్న ప్రాంతం, జయరామిరెడ్డి కాలనీకి వెళ్లి పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు తప్ప కుండా మెయిన్ డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్య పరిష్క రానికి కృషి చేస్తామని నాయకులకు,ప్రజలకు తెలియజేశారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ రఫి సర్పంచ్ మల్లెల పుష్పవతి లింగమయ్య అధ్యక్షతన వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి గ్రామం లోను, వార్డుల్లో గల సమస్యలను అడగంతో పలువురు వార్డు సభ్యులు గ్రామంల వీధిలైట్లు సరిగా పడడం లేదని,గ్రామంలో దోమలు పెరగిపోయయని వాటి నివారణకు పాగింగ్ చేయలని కోరడంతో తప్పకుండా మీరు తెలిపిన సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సచివాలయ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మురికి నీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు.

## వైఎస్ఆర్ పాలన దేశానికి ఆదర్శం...ఆకుతోటపల్లి వైకాపా నాయకులు.

అనంతపురం రూరల్, జూలై 08 ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పా లన దేశానికే ఆదర్శంగా సాగి ందని రూరల్ మండల ఆకు తోటపల్లిలో ఎంపిటిసిలు కెపి. సోమశేఖర్‌రెడ్డి, సునీల్ దత్తారెడ్డి, సర్పంచ్ గురుప్రసాద్ వైకాపా నాయకులు పేర్కొన్నారు. రూరల్ మండలం ఆకుతో టపల్లిలో సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతిని ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి, సునీల్‌ద త్తారెడ్డి,సర్పంచ్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపట్టానికి పూజ మాలలు వేచి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన మహా వ్యక్తి వైఎస్ఆర్ నేన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రజాభీష్టానికి అనుగుణంగా సుపరిపాలన అందించిన వ్యక్తి వైఎస్ఆర్‌నేన్నారు. వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రా సిఎం అయిన తొలి రోజు నుంచే ప్రజాకర్షక పథకాలను తీసుకొచ్చి ప్రజల అందరి మన్నలు పొందారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రజాపాలన సాగించి ప్రజా ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. వైఎస్ఆర్‌కు అనంత జిల్లా అంటే ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

## వైఎస్ఆర్ పాలన ఎందరికో ఆదర్శం.

అనంతపురం రూరల్, జూలై08ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన ఎందరికో ఆదర్శంగా నిలిచిందని అనంత జిల్లా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు నీరుగంటీ నారాయణరెడ్డి,మాజీ కన్వీనర్ గోవిందరెడ్డి, వైకాపా నాయకులు పేర్కొన్నారు.సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతిని గ్రంధాలయ చైర్మన్ ఉమా మో హన్‌రెడ్డి ఆదేశాల మేరకు నీరుగంటీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపట్టానికి పూజ మాలలు వేచి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలకు అతీత ంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన మహా వ్యక్తి వైఎస్ ఆర్‌నేన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రజాభీష్టానికి అనుగుణ ంగా సుపరి పాల న అందించిన వ్యక్తి వైఎస్ఆర్‌నేన్నారు. వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రా సిఎం అయిన తొలి రోజు నుంచే ప్రజాకర్షక పథకాలను తీసుకొచ్చి ప్రజల అందరి మన్నలు పొందారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రజాపాలన సాగించి ప్రజా ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. వైఎస్ఆర్‌కు అనంత జిల్లా అంటే ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు యల్లప్ప,హనుమంతు,ప్రసాద్,రహీమ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళ

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

ప్రభుత్వ అటోనమస్ డిగ్రీ కళాశాల అనంతపురం జనరల్ నాలెడ్జ్ సెంటర్‌లో (జెకెసి) ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాల కొరకై ఈ నెల 10న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎసి.దివాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు అర్హులైన వారి వివరాలు పరిశీలిస్తే.. 26ఇయర్స్‌లోపు ఉండాలి, స్త్రీ పురుషులకు అవకాశం కలదు, 10లో మినిమం 50 శాతం మార్కులు, 12లో 50 శాతం, గ్రాడ్యుయేషన్‌లో 50 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలి. 10వ తేది ఉదయం 9:00 గంటలకు జెకెసిలో హాజరు కావాలీని సూచించారు. మిగత వివరాలకు జెకెసి సమన్వయ కర్త కె.వెంకటేషులు (9704926192) సంప్రదించాలని వారు సూచించారు.

## ఎంఈఓ-2కి కొత్త జాబ్ చార్ట్ ఇవ్వాలి
### - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో పని చేసే మండల విద్యాశాఖ అధికారి 2పోస్ట్‌కు మండల పరిషత్ విద్యాశాఖ అధికారిగా పేరు మార్చి మండల పరిషత్ పాఠశాలలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు అధికారాలు, తనిఖీ అధికారులు, శాఖ పరమైన అన్ని అధికారాలను ఎంఈఓ-2 కు బదలాయించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్‌రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శిలు జి.శేష, ఫణి, గుత్తి ప్రేమనాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు పివి.శ్రీనివాసులు, ఎం.గోపాల్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు


కేక్ కట్ చేస్తున్న సత్యనారాయణరెడ్డి

నార్పల రూరల్, జులై 8 ప్రభాతవార్త

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమ ంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను మా జీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్‌లో వున్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులను రారాజు చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతు ందన్నారు. పేద ప్రజల ఆరాధ్యదైవం అని కొనియాడారు. ఆయన అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్త పల్లె భాస్కర్‌రెడ్డి, మన్నీల శివయ్య, చికెన్ గోపాల్, సుంకులమ్మ శివ, రామా ంజినేయులు, గిరగపెద్దన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి మహానేత వైఎస్ఆర్
### - తండ్రి స్ఫూర్తితో జగన్ పోరాటాలు
### - మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


: వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, జులై 8 ప్రభాతవార్త

మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖ ర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే అన ంత వెంకటరామిరెడ్డి కొని యా డారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతిని పురస్క రించుకుని జిల్లా వైకాపా కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రప టానికి, జడ్పి ప్రాంగణం లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ నిర్వహించారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర్ నారాయణ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులతోపాటు పెద్ద ఎత్తున పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఐదేళ్ల పాలనలోనే దేశానికి ఆదర్శంగా సుపరిపాలనను కొనసాగించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగించి, ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. తండ్రి చూపిన బాటలోనే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల సుపరిపాలనను అందించారన్నారు. ప్రజా పక్షమే లక్ష్యంగా తండ్రి చూపిన బాటలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పోరాటాలు చేశారన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సేవలను నేతలు కొనియాడారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

04ATP08_04ATP08.qxd 08-07-2024 PM 10:43 Page 1



# ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

## నెరవేరనున్న పేదల సొంతింటి కల.. ఊపందుకోనున్న నిర్మాణ రంగం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 8 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయం. ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నారా చంద్ర బాబునాయుడు అధికారంలోకి వచ్చి నెలరోజుల్లోనే అమలు చేశారని, ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43ను విడుదల చేయడం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం విధానం, పారదర్శకత, ముందు చూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియా నడిపింది. ఒక్క ఇసుక కుంభ కోణం ద్వారా 50వేల కోట్లకుపైగా కొల్లగొట్టారని అని వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసుర అవతారంతో దోచుకున్నారన్నారు. పేదలు ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుకను కొనడానికి 3 లక్షలు ఖర్చు చేయాల్సి ఉండేదన్నారు. వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు 10 లక్షలకు పైగా ఇల్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో చేశారో అర్థం చేసుకోవచ్చున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారని, దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. సుప్రీం కోర్టు, హై కోర్టు, ఎన్‌జిటి నిబంధనలకు అనుగుణంగా పర్యవరణ పరిరక్షణ, దెబ్బ తినకుండా ఉచిత ఇసుక అందిస్తామని జిల్లా స్థాయి శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ, మైనింగ్ అధికారులు పర్యవేక్షి స్తారన్నారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# జగన్ హయాంలో ఇసుక మద్యం మైన్స్‌లో అడ్డగోలుగా దోపిడి

## - చంద్రన్న రాజ్యంలో ప్రజల జీవితాల్లో వెలుగులు - కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జులై 8 ప్రభాతవార్త

గత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర వ్యాప్తంగా సహజ వనరులను కొల్లగొట్టి అడ్డగోలుగా ప్రకృతి సంపదను దోచుకున్నారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంలో సోమవారం ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా కార్యక్రమాన్ని స్థానిక కుటాగుల్ల ఇసుక రీచ్‌లో ఈ పథకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతపురం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. సహజ సిద్ధంగా ప్రకృతి వరప్రసాదలైన ఇసుక మైన్స్‌ను వైసీపీ నాయకులు తమ ఆధీనంలో ఉంచుకుని ఇష్టానుసారంగా నిలువు దోపిడి చేసి ధనార్జనే ధ్యేయంగా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. ముఖ్యంగా మద్యం పాలసీ విధానంలో ప్రజల నెత్తిన శతగోపం పెట్టి తమ బ్రాండ్లను వారికి అంటగట్టే అడ్డగోలుగా సంపాదించుకున్న ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మద్యం మైన్స్ లిక్కర్ వ్యాపారాలలో ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన వనరులను తమకు అనుకూలంగా మార్చుకుని 3వేల కోట్ల రూపాయలను పెట్టుబడి కింద ఎన్నికల కోసం సిద్ధం చేసుకున్న ఘనత వైసీపీ మంత్రులకు అధినాయకులకు దక్కిందన్నారు. జగన్‌ప్రభుత్వంలో చేసిన ఇసుక సరఫరా విధానంతో భవన నిర్మాణ కార్మికులు అసంఘటిత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని రోడ్డున పడే దుస్థితిని కల్పించిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలలో భాగంగా మెగా డిఎస్సీపైన తొలి సంతకం వికలాంగులకు పింఛన్ 6వేలు పెంపు, మిగిలిన పింఛన్లకు 7వేలు రూపాయలు చెల్లించి తమ మాట నిలబెట్టుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు జిలుగులు చిమ్ముతున్నాయని కందికుంట ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా పగ్గాలు చేపట్టిన నుంచి వివిధ పరిశ్రమల నుంచి భారీగా పెట్టు బడులు పెట్టడానికి ముందుకు వచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఊతమివ్వడానికి అన్ని కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ప్రజలు తమ జీవితాల్లో మార్పు రావాలన్న ఉద్దేశ్యంతోనే తెలు గుదేశం పార్టీకి అఖండ విజయాన్ని అందించి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత చంద్రబాబుకు అప్పగించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి , సంక్షేమానికి సహకరించి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును బంగారు బాటలు దిద్దేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కందికుంట పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాలొన్నారు.



ఇసుక రీచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# ఉచిత ఇసుక పాలసీని సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్, జూలై 08 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక పాలసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని జుంజిరాంపల్లి గ్రామంలోని వేదావతి హగరి వద్దగల ఇసుక రీచ్‌లను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా ఇసుకను పంపిణీ చేస్తామని చెప్పడంతో నేడు ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రధానమైన ఐదు హామీలను నెరవేర్చేందుకు సంతకం చేశారన్నారు. ఫించన్ దారులకు రూ.7వేలు ఫించన్లను పంపిణీ చేశారన్నారు. వచ్చే నెల నుండి రూ.4వేలు ఫించన్ దారులకు ఫించన్ పంపిణీ చేస్తారన్నారు. ఉచితంగా ఇసుకను పొందేందుకు రాయదుర్గం నియోజకవర్గంలోని జుంజిరాంపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌లో వెసులుబాటు కలిపించారన్నారు. గతంలో జుంజి రాంపల్లి వైసీపీ నాయకులు ఇసుక దోపిడికి నిలయంగా మార్చారన్నారు. అత్యంత పారదర్శకంగా కేవలం లోడింగ్ చార్జీలు టన్ను డిజిటల్ పేమ్మెంట్ రూ. 195తో ఇసుకను పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఎవరైనా ఇళ్లు నిర్మించుకున్నా, రోడ్లు, భవనాలు నిర్మించినా ఇసుకను వాడా లన్నారు. ప్రభుత్వం అవసరాలకు గానీ, ప్రైవేట్ అవసరాలకు గానీ ఇసుకను వాడుకోవాలన్నారు. అధికారులు ఒక టన్ను ఇసుక దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డిజిటల్ పేమ్మెంట్ కావున ఎవరూ కూడా దుర్వినియోగం చేసుకోవడానికి ఆస్కారం లేదన్నారు. చంద్ర బాబు ఆదేశాల మేరకు ఇసుక పంపిణీకి అధికారులు కార్యక్రమానికి సన్నదమైయారన్నారు. రాష్ట్ర పరిపాలను గాడిలో పెట్టే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడన్నారు. ప్రజలు ఉచిత ఇసుక పంపిణీని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైన్‌అండ్ జూవాలజీ ఏడిఏ నాగయ్య, డిప్యూటి తహసీల్దార్ రఘు, ఈఓపిఆర్డీ రంగనాయకులు, సర్పంచ్‌లు వన్నూరు స్వామి, రాజశేఖర్‌రెడ్డి, అశోక్, టిడిపి మండల కన్వీనర్ హనుమంతు, నాయకులు పొట్ల రవి, కాటా వెంకటేశులు, టంకశాల హనుమంతు, అచ్చన్న, వీరేష్‌స్వామి, ప్రసాద్, గోవిందరాజులు, సోమశేఖర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత ఇసుకను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్‌ను లోతుగా విచారించి చట్ట పరిధిలోని పరిష్కారం చూడండి

## - జిల్లా ఎస్పీ గౌతమిశాలి - పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

అనంతపురం, జులై 08 ప్రభతవార్త ప్రతినిధి

.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్‌ను లోతుగా విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ గౌతమి పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీసు, కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ 133 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్య భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, సైబర్ విభాగం సిఐ షేక్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ గౌతమిశాలి



ఎస్పీకి తమ గోడును విన్నవించడానికి విచ్చేసిన ప్రజలు

# తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూలై 8 ప్రభాతవార్త

తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో తాగునీటి సమస్య, జల్‌జీవన్ మిషన్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వజ్రకరూరు మండలంలోని కొనకల్లు గ్రామంలో నీటి సమస్యపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వజ్రకరూరులో అక్రమ కొళాయిలు తొలగించేందుకు నోటీసులు ఇచ్చి వెంటనే తొలగించాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తాగునీటికి సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి కావాల్సిన నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి పంపాలన్నారు. జిల్లా పరిషత్ నుండి కేటాయించే నిధులకు సంబంధించిన పూర్తి నివేదికను తయారు చేయాలని, అలాగే ప్రభుత్వం నుండి వచ్చే నిధులకు సంబంధించిన నివేదికలను ఈ ఆఫీస్ ద్వారా తయారు చేసి పంపాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, శ్రీరామ్‌రెడ్డి ప్రాజెక్ట్ డిఇ శ్రీనివాసులు, తాడిపత్రి డిఇ శ్రీరాములు, సత్యసాయి డిఇ రామా రావు, ఉరవకొండ డిఇ సప్రాన్, సంబంధిత శాఖ జెఇలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

# ప్రజల ఫిర్యాదులకు సత్వరపరిష్కారం చూపండి

పుట్టపర్తి, జులై 08, ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా వచ్చే ఫిర్యాదులకు స్తవమమైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత అధికారులనూ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా నలు మూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసనప్రజల యొక్క సాధక బాధకాలను ఆలకించి ఫిర్యాదులు స్వీకరించారు.

అనంతరం సంబంధిత అధికారులకు ఆ సమస్యలను బదలాయించి వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంల అదనపు ఎస్పి ఎన్.విష్ణు, సిఐ శ్రీహర్ష, సిబ్బంది, ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు వింటున్న జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి

# ఎన్టీఆర్ మానస పుత్రిక హంద్రీనీవా సుజల స్రవంతి

## - ఏడాదిలోగా ప్రాజెక్టును పూర్తి చేసి సాగు నీటిని అందిస్తాం - ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జులై 8 ప్రభాతవార్త

స్వర్గీయ ఎన్టీఆర్ మాస పుత్రిక హంద్రీనీవా సుజల స్రవంతి అని కదిరి ఎమ్మెల్యేకందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం నియోజక వర్గంలోని హంద్రీనీవా కాలువ పనులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హంద్రీనీవా సుజల స్రవంతి ఈఈ మురళీ, సిబ్బందితో కలిసి కాలువ గట్ల వెంబడి పర్యటించారు. కదిరి రూరల్ మండలంలోని పట్నం, నాగారెడ్డిపల్లి వద్ద ఆగిపోయిన పనులను పరిశీలించారు. తలుపుల మండలం లోనూ నిలిచిపోయిన టన్నెల్ పనులను స్వరంగ మార్గంగావెళ్లి పరిశీలించారు. నంబులపూలకుంట మండలం గోపాలపురం వద్ద ఆగిపోయిన పనులను పరిశీలించారు. అర్ధాంతరంగా ఆగిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 95 శాతం హంద్రీనీవా పనులను పూర్తి చేశామని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన ఐదు శాతం పనులను పూర్తి చేయలేక నిర్లక్ష్యంచేశారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారం లోకిరాగానే సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలన్న ఉద్దేశ్యంతో నియోజకవర్గ వ్యాప్తగా నిలిచిన పనులను పరిశీలించడానికి కాలువ గట్ల వెంబడి పర్యటించి పెండింగ్ పనులను పరిశీలించి అవి ఏ స్థాయిలో ఆగాయో క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఆగిపోయిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఏడాదిలోగా హంద్రీనీవా కాలువ పనులను పూర్తి చేసి కదిరి నియోజకవర్గంలోని అన్ని చెరువులను కృష్ణ జలాలతో నింపుతావన్నారు. కాంట్రాక్టర్లు సైతం బిల్లులు మంజూరుకు చర్యలు చేపడుతామన్నారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోవడం, మంచి మార్పు తీసుకురాకపోతే ప్రజలు ఏ రకంగా ఇబ్బందులు ఎదుర్కొంటారో అందుకు సైకో జగన్‌పాలనే నిదర్శనమని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ శాఖ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



టన్నెల్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారుల



హంద్రీనీవా కాలువపై అధికారులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# పట్టణానికి పచ్చదనంతో కొత్త శోభ.. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

## - ఫ్లోరైడ్ రహిత నీటిని అందించడమే తమ లక్ష్యం.. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, జులై 8 ప్రభాతవార్త

మడకశిర నగర పంచాయితీ ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్య పచ్చని మొక్కలు పెంచడం వల్ల పట్టణానికి కొత్త శోభ సంతరించుకుంటుందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం మడకశిర పట్టణంలోని సర్కిల్‌లో డివైడర్ల మధ్య మొక్కలను నాటారు. మొక్కలు పెరిగి పెద్దది అయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని పట్టణాన్ని ఎంతో ఆహ్లాదకరంగా ఉండేందుకు తోడ్పడు తుందన్నారు. అనంతరం ఎన్టీఆర్‌సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ పట్టణం లోని ఆరేపేటలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మ ఆట్లాడుతూ.. పట్టణ వాసులకు ఫ్లోరైడ్ రహిత సురక్షితమైన తాగునీటిని పట్టణ వాసులకు అందించాలన్న మంచి ఉద్దేశ్యంతో గత తెలుగుదేశంప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. వైకాపాప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌లు మూత పడ్డాయి. తిరిగి పట్టణ వాసులకు మంచి సురక్షితమైన నీటిని అందించాలని ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా త్వరలో డిఎస్సీ కోచింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, సత్య సాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్లు నరసింహ రాజు, వైస్ చైర్మన్ వెంకటలక్ష్మమ్మ, శ్రీనివాసులు, సీనప్ప, మేఘన రమేష్, బలరాం, హను మంతు, సుధాకర్‌నాయక్, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినా రాయణ, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ గౌరీశంకర్, మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



పట్టణంలోని డివైడర్లలో మొక్కలు నాటడానికి మట్టిని తొలగిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

# నూతన ఇసుక విధానం-2024పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూలై 8 ప్రభాతవార్త

నూతన ఇసుక విధానం-2024పై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆధ్వర్యంలో నూతన ఇసుక విధానం-2024 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా ఈ నెల 8వతేదీ నుండి ఇసుక పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. రాయదుర్గం మండలం జంజురాంపల్లి గ్రామం వద్ద వున్న ఇసుక నిల్వ కేంద్రం వద్ద ఇసుక ఒక మెట్రిక్ టన్ను ధర 195 రూపాయలు వుంటుందని నూతన ఇసుక విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇసుక రవాణా కొరకు వినియోగదారులు వారి వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్,, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామ కృష్ణారెడ్డి, గనులశాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ రామకృష్ణప్రసాద్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# ప్రజా సమస్యల పరిష్కారంలో అశ్రద్ధ వహించవద్దు

## - జిల్లా ఇన్‌చార్జ కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, జులై 08, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి జిల్లా కేంద్రంలోని ప్రజల సమస్యల పరిష్కార వేదిక నందు ప్రజలు తమ సమస్యలు పరిష్కారమౌతాయని ఎంతో నమ్మకంతో వస్తుంటారని, వారి నమ్మకాన్నివమ్ముచేయకుండా అధికారులు ప్రజా సమస్యలపట్ల అశ్రద్ధ వహించరాదని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 207 వినతులను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంంధిత అధికారులను ఉద్దేశించి మాటాల్డఉతూ, ప్రతి ఫిఆర్యదును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిషారం చూపాలనా న్నరు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాల అమలు, సమగ్ర నివేదికలు చేపట్టాలని, సంబంధిత అధికారులు నివేదికలు రూపొందించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డ్వామా పిడి విజయప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, పట్టు పరిశ్రమ శాఖజి జెడి పదామవతి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఒ విజయ్‌కుమార్, డిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి రమణారెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఎడి రామకృష్ణ, ఎల్‌డిఎం రమణకుమార్, ఉద్యాన వన శాఖ చంద్రశేకట్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్రనాయక్; గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షమ్ర శాఖ అధికారి శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ ,టెక్ట్సైల్స్ శాఖ అధికారి రమేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌సి మల్లికార్జున, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్‌కుమార్, జెడిఎం సహాని, సోని, డిఎంహెచ్ఓ మంజువాణి, ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ పిడి మళ్ళీశ్వరీ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యూం, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, ఇన్‌చార్జ్ ఎస్‌సి పిఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధిఆరి సహదేవ్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జ కలెక్టర్

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్త ఇసుక పాలసీ తీసుకొచ్చారు

## - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జులై 8 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో పేదలు ఇల్లుకట్టుకోవాలంటే ఇసుక ధరలు చూసి భయపడే పరిస్థితి ఉందని, ఇక నుంచి ఆ భయం అవసరం లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కొత్త ఇసుక పాలసీపైన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నెలరోజుల్లోపే ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేశారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, పారదర్శకత, ముందు చూపుతో ఇసుక పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. తాజా ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ రంగానికి పూర్వ వైభవం వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఉచిత ఇసుక పాలసీ రాష్ట్రప్రగతికి బాట. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, జులై 8 ప్రభాతవార్త

నియోజకవర్గంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరనున్నదని ఊపందుకోనున్న గృహ నిర్మాణ రంగం అని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తీసుకొని వచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభిచిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే అధికారంలోకి వచ్చిన నెల రోజుల లోపే ఫ్రీ ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 అమల్లోకి తెచ్చారన్నారు. పేదలు ఇల్లుకట్టుకోవడానికి 5 లక్షలు అయితే ప్రజలు ఇసుక కొనడానికి 3 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉండేదన్నారు. గృహ నిర్మాణ సరఫరాల శాఖకు పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను సెండ్‌రెడ్డి అండ్‌కో వారు మింగేసారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ